RNI-TELTEL/2017/72695

శుభ
తెలంగాణ

23 జనవరి 2023

సోమవారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :323
వెల: 4 రూ/.
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

ఉపాధి హామీకి మరో షరతు

- ప్రతి జాబ్‌కార్డుకు ఆధార్ లింకు
- ఈనెల నుంచే అమలుకు ఆదేశం లేకుంటే కూలీ డబ్బులు ఆపివేత
- ఈ ఏడాదిలో 42 రోజులే పని
- గత ఐదేండ్లలో ఇదే అతి తక్కువ

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కొత్త నిబంధనలను తెరపైకి తెస్తున్నది. ఇప్పటికే బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు తగ్గించి, పనులు లేకుండా చేస్తున్న బీజేపీ సర్కారు ఏదో ఒక కొర్రీ పెడుతూ కూలీల ఉపాధిని దెబ్బతీస్తున్నది. ఇప్పటికే ఉపాధి హామీ నిధులతో తెలంగాణలో నిర్మించిన పంట కల్లాలపై కన్నెర్ర చేసి ఇచ్చిన బిల్లులను వెనక్కి ఇచ్చేయాలని ఒత్తిడి తెస్తున్నది. తాజాగా ఉపాధి హామీ కూలీల కు ఇచ్చే జాబ్‌కార్డులకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయాలని షరతు విధించింది. వెంటనే కూలీలందరూ తమ జాబ్‌కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని, లేకుంటే చెల్లింపులు నిలిపివేస్తామని హెచ్చరించిం ది. కేంద్రం వార్నింగ్‌తో గ్రామ పంచా యతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో ఆధార్ అనుసంధానం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రతి ఉపాధి హామీ కూలీ ప్రాథమిక వివరాలను ఇప్పటికే జాబ్‌కార్డులో నమోదు చేశారు. దీంతో పాటు కుటుంబసభ్యుల వివరాలు, బ్యాంకు ఖాతా నంబర్ కూడా కేంద్రం వద్ద ఉన్నది. కూలీలను ఉపాధి

జియాగూడలో యువకుడి దారుణ హత్య

పట్టపగలే వేట కొడవళ్లు, కత్తులతో నరికి చంపిన దుండగులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్‌లోని జియాగూడలో పట్టపగలే దారుణం జరిగింది. వంద ఫీట్ల బైపాస్ రోడ్డులో అందరూ చూస్తుండగానే ఓ యువకుడిని వేట కొడవళ్లు, కత్తులతో కిరాతంగా హతమార్చారు.

వివరాలు 2లో..

అధిష్టానం నిర్ణయించిన వ్యక్తిని సీఎం గద్దెపై కూర్చోబెడ్తా

హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకరావడమే తన లక్ష్యమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అధిష్టానం నిర్ణయించిన వారిని సీఎం గద్దెపై కూర్చోబెట్టే వరకూ తాను విశ్రమించనని స్పష్టం చేశారు. టీపీసీసీ ఇంచార్జ్?గా మాణిక్ రావ్ ఠాక్రే వచ్చాక పార్టీలో గొడవలన్నీ సమసిపోయాయని చెప్పారు. నాగర్ కర్నూల్?లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న 14 సీట్లలోనూ కాంగ్రెస్? జెండా ఎగరేయాలని పార్టీ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలమూరులో కట్టిన ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ఇచ్చినవేనన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రారంభించింది కాంగ్రెస్ అన్న ఆయన.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను మంజూరు చేసింది కాంగ్రెస్సే అని చెప్పారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. తెలంగాణకు దళితుడు కాదు దరిద్రుడు సీఎం అయ్యారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దళితులు,

వివరాలు 2లో..

ప్రపంచంలోనే వరస్ట్ మెక్‌డొనాల్డ్ ఔట్‌లెట్ మూత!

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రపంచంలోనే అత్యంత దారుణమైన మెక్‌డొనాల్డ్ ఔట్‌లెట్ గా పేరుపొందిన కెనడాలోని ఒట్టావాలో ఉన్న ఔట్‌లెట్ ఎట్టకేలకు మూతపడింది. 1985లో ఈ ఔట్‌లెట్‌ను ఏర్పాటుచేశారు. ఈ నాలుగు దశాబ్దాల్లో అనేకసార్లు పోలీసులు ఆ ఔట్‌లెట్‌కు వెళ్లాల్సి వచ్చింది. కారణం ఆ అందులో ఎప్పుడూ గొడవలు జరుగుతుండటమే. నిత్యం పోలీస్ స్టేషన్‌కు కాల్స్ వచ్చేవి. ఔట్‌లెట్ సమీపంలో బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. అక్కడ మద్యం సేవించిన వారు ఈ ఔట్‌లెట్‌కు వచ్చేవారు. అక్కడ గొడవలు పెట్టుకునేవారు.

495 కోట్లు ఇప్పించండి

ఏపీకి బదలాయించడంతో మాకు నష్టం

సీఎస్ఎస్ నిధులపై కేంద్రానికి హరీశ్ లేఖ

హైదరాబాద్(శుభతెలంగాణ): సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం(సీఎస్ఎస్) కింద తెలంగాణకు రావాల్సిన రూ.495 కోట్లను ఆంధ్రప్ర దేశ్ నుంచి వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మరోసారి లేఖ రాశారు. 2014-15 ఆర్థిక సంవత్స రంలో తెలంగాణకు దక్కాల్సిన ఈ నిధులను పొరపాటున ఏపీ ఖాతాలో జమచేశారని గుర్తుచేశారు. ఈ విషయమై పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదని తెలిపారు. సీఎస్ఎస్ నిధులను జనాభా ప్రాతిపదికన విభజించాల్సి ఉండగా, తెలంగాణ ఏర్పడిన మొదటి ఏడాది 2014-15లో ఈ నిధులను తెలంగాణ కు ఇవ్వకుండా పూర్తిగా ఏపీకి బదలా యించారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్రం, ఏపీ ప్రభుత్వంతోపాటు అకౌంటెంట్ జనరల్ దృష్టికి కూడా తీసుకెళ్లామని లేఖలో స్పష్టంచేశారు. అనేకసార్లు ఉత్తరాలు రాశామని, ఎనిమిదేండ్లు గడుస్తున్నా తెలంగాణకు న్యా యం జరగలేదని తెలిపారు. ఇకనైనా తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం

హైదరాబాద్(శుభ తెలంగాణ): నాగోబా దయతో రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. నాగోబాను ఆయన దర్శించుకున్న ఆయన... ఐదు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే నాగోబా జాతరకు ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేయడం బాధకరమన్నారు. బీజేపీ అధికారంలో రాగానే.. దేశం అబ్బురపడేలా నాగోబా ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. జల్ జమీన్ జంగిల్ కోసం ఆదివాసీలు నేటికి పోరాడుతూనే ఉన్నారన్నారు. పోడు వ్యవవహారంలో బాలింతలను కూడా తీసుకెళ్లి జైల్లో పెట్టిన మూరు?డు కేసీఆర్ అని విమర్శించారు. 8 మంది గిరిజన ఎంపీలను కేంద్ర మంత్రులను చేయడంతోపాటు ఆదివాసీ

వివరాలు 2లో..

ఇండ్ల నిర్మాణాలకు, లేఅవుట్లకు సులభంగా అనుమతులి చ్చేందుకు తీసుకొచ్చిన టీఎస్ బీపాస్‌ను ప్రజలకు మరింత సౌలభ్యంగా మార్చుతున్నది తెలంగాణ ప్రభుత్వం. దరఖాస్తుల్లో తప్పులను సరిదిద్దేందుకు అవకాశం కల్పిస్తూ మార్పులు, చేర్పులు చేయనున్నది.

నెలాఖరులోగా కరెక్షన్ మాడ్యూల్

టీఎస్ బీపాస్ దరఖాస్తుల సవరణకు అవకాశం

మరింత సులభంగా ఇండ్ల నిర్మాణ అనుమతులు

టీఎస్‌బీపాస్, టీడీఆర్, రెరాతో ఎస్ఆర్వో డాటా లింక్

TS-bPASS

హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణాలు, లేఅవుట్లకు సులభంగా అనుమతులు ఇచ్చేందుకు తీసుకొచ్చిన తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం (టీఎస్‌బీపాస్)లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేయనున్నది. ఇండ్ల యజమానులకు మరింత సౌలభ్యంగా ఉండేలా సంస్కరణలను తీసుకురానున్నది. దీనిలో భాగంగా బీపాస్ దరఖాస్తు సవరణ కోసం ఈ నెలాఖరులోగా కరెక్షన్ మాడ్యూల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాల్లో తప్పులేమైనా ఉంటే వాటిని సవరించుకునే అవకాశం ఇప్పటివరకు లేదు. దీంతో పలు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కరెక్షన్ మాడ్యూల్‌ను ప్రవేశపెట్టనున్నట్టు అధికారులు వెల్లడించారు.

వివరాలు 2లో..

కొమురవెల్లిలో వైభవంగా పట్నం వారం

హైదరాబాద్ నుంచి వచ్చిన 50 వేల మంది భక్తులు

నేడు పెద్ద పట్నం, అగ్నిగుండాలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రంగా మారింది. పట్నం వారం సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన 50 వేల మంది భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకొన్నారు.

వివరాలు 2లో..

సింగరేణిని కేంద్రం ప్రైవేటు పరం చేస్తోంది

హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్రం దేశవ్యాప్తంగా సింగరేణిని ప్రైవేటు పరం చేస్తోందని, తెలంగాణలో సింగరేణిని కాపాడుకుంటామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నాయకుడికి విల్ పవర్.. దక్షత ఉండాలని, అవన్నీ ఉన్న నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వారసత్వ ఉద్యోగాలను అడ్డుకున్న వారు ఎవరో కార్మిక లోకం ప్రజలకు

వివరాలు 2లో..

తిట్టడం కాదు. ఏదైనా మంచి చెయ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రజలకు మేలు చేయాలని ఎంపీ అర్వింద్‌కు చెప్తే తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తనను తిట్టినా పర్వాలేదు కానీ ప్రజలకు మంచి చేయాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల, ఇబ్రహీంపట్నం

వివరాలు 2లో..

సీఎం అయినంక రూ. 5లక్షల కోట్ల అప్పు తీరుస్త

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో కేసీఆర్ రూ. 5లక్షల కోట్ల అప్పులు చేశారని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆరోపించారు. వాటన్నింటిని తీర్చగలిగే పార్టీ ప్రజా శాంతి పార్టీ అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపిస్తే రాష్ట్రానికి రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానన్నారు. అవినీతి పరులు కావాలో....

వివరాలు 2లో..

ఉపాధి హామీకి మరో షరతు

- **మొదటి పేజీ తరువాయి**

హామీ పనులకు దూరం చేసేలా కేంద్ర ప్రభుత్వం ఒక్కో నిబంధన విధిస్తూ ముప్పుతిప్పలు పెడుతున్నది. తాజాగా జాబ్‌కార్డుకు ఆధార్ లింకు చేయాలనే నిబంధనను తెరపైకి తీసుకురావడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆధార్ అనుసంధానమే కాదు, అథెంటిఫికేషన్ చేయాలని కూడా ఆదేశించింది. ఈ నెల నుంచి పనిచేసిన కూలీలకు డబ్బులు రావాలంటే ఆధార్ కార్డు లింక్ చేయాల్సిందేనని, లేకుంటే డబ్బులు ఇవ్వబోమని ప్రకటించింది. చేసేది లేక పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనుల కంటే ముందు ఆధార్ అనుసంధానం కోసం తిరుగుతున్నారు. గ్రామాల్లో చాటింపు, మైకుల ద్వారా జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంటి కుటుంబ పెద్దే కాకుండా జాబ్‌కార్డులో పేరున్న ప్రతిఒక్కరూ ఆధార్‌కార్డు తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు. ఆధార్ లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని ఐడీ నంబర్‌ను నమోదు చేయాలని కోరుతున్నారు.

కేవలం 42 పనిదినాలే..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి కనీసం 100 రోజులు పని కల్పించాల్సి ఉన్నది. ఇందుకు విరుద్ధంగా ఈ ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఇప్పటివరకు కేవలం 42 రోజులే పని కల్పించడం కేంద్రం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. గత ఐదేండ్లలో ఇదే అతి తక్కువ పనిరోజులు కల్పించిన ఆర్థిక సంవత్సరమని గణాంకాలు చెబుతున్నాయి. దీనికితోడు కూలీల హాజరు యాప్‌లో నమోదు చేయాలని నిబంధన విధించడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్కువ వేతనాలిస్తూ, పనిదినాల్లో కోత పెడుతూ ఇప్పుడు ఆధార్ లింక్ చేస్తేనే వేతనాలు ఇస్తామని కేంద్రం నిర్ణయించడంపై నిరుపేద కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉపాధిని దెబ్బతీసేందుకే కొత్తరకం నిబంధనలు పెడుతున్నదని మండిపడుతున్నారు.

అధిష్టానం నిర్ణయించిన వ్యక్తిని సీఎం గద్దెపై కూర్చోబెడ్తా

- **మొదటి పేజీ తరువాయి**

గిరిజనులకు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. దళితులు, గిరిజనుల త్యాగాలతో సాధించిన తెలంగాణను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలపుడు ఓట్ల కోసం వస్తే కేసీఆర్ ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. నాగం జనార్ధన్ తో పెట్టుకుంటే గాలి జనార్ధన్ రెడ్డికి పట్టిన గతే మర్రి జనార్ధన్ రెడ్డికి పడుతుందని అన్నారు. అధికారం శాశ్వతం కాదని, మర్రి జనార్ధన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. దొరలకు బీఆర్ఎస్, పెట్టుబడిదారులకు బీజేపీ ఉంటే దళిత , గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

దాడులకు భయపడేది లేదు : ఠాక్రే

మార్కండేయ ప్రాజెక్టు చూడటానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నేతలు దాడులకు దిగడం దుర్మార్గమని టీపీసీసీ ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే అన్నారు. దాడులకు భయపడేది లేదని, పేదల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ దాడులకు పాల్పడితే కాంగ్రెస్ ప్రజల తరుపున పోరాడుతుందని చెప్పారు. పార్టీ తీసుకునే నిర్ణయాలకు అందరి మద్ధతు ఉండాలని కోరారు.

కేసీఆర్, బీఆర్ఎస్ పై ప్రజల్లో వ్యతిరేకత ఉంది

కుటుంబ పాలనకు, నియంత పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ రాజీనామా చేసి ఉప ఎన్నికకు వెళ్తే ప్రజలు తనకు బ్రహ్మరథం పట్టారని బీజేపీ సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కూడా నైతిక విజయం తనదేని చెబుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో చాలా వ్యతిరేకత ఉందని చెప్పారు. ఇచ్చిన హామీలను గత తొమ్మిదేళ్లుగా కేసీఆర్ మర్చిపోయారని అన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం పెన్షన్లు, రైతుబంధు పథకాలు అందిస్తున్నారని అన్నారు. కోదాడ పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. తమ పార్టీ పేరులో తెలంగాణ పదం తీసి.. బీఆర్ఎస్ పేరు పెట్టి తన గుంత తానే తీసుకున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాన్ని తుగ్లక్ మాదిరిగా పరిపాలిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్.. తన కుటుంబం, తన బిడ్డల భవిష్యత్తు కోసం ఆలోచించే వ్యక్తి అని, తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

రాష్ట్రాల పోలీసులు, కేంద్ర ఏజెన్సీల మధ్య సహకారం చాలా ముఖ్యమైంది

ఢిల్లీ : పోలీసు బలగాలను మరింత సుశిక్షితులుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. అధునాతన టెక్నాలజీతో పోలీసులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఏజెన్సీల డేటా మార్పిడిని సులభతరం చేయడానికి నేషనల్ డేటా గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్ చాలా ముఖ్యమైందని చెప్పారు. రాష్ట్రాల పోలీసులు, కేంద్ర ఏజెన్సీల మధ్య సహకారం చాలా ముఖ్యమైందని వివరించారు. డీజీపీ, ఐజీల అఖిల భారత సమావేశంలో పోలీసింగ్, జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, సైబర్ సెక్యూరిటీ అంశాలపై చర్చించారు. డీజీపీ, ఐజీల అఖిల భారత సమావేశానికి ప్రధాని నరేంద్రమోడీ హాజరై మాట్లాడారు. తన దుందుడుకు నిర్ణయాలతో ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా అనేక లక్షల మంది ఆన్లైన్ పెట్టుబడి దారులను ముంచేశారు. ఆయన తీసుకున్న నిర్ణయంతో జోడి కాయన్ కొనుగోలు దారులు ఇప్పుడు దిక్కులు చూస్తున్నారు. ఇక ఇప్పుడు ప్రపంచ ప్రసిద్ధ ట్విట్టర్పైనా తన నిర్ణయాలు రుద్దుతూ.. దీనిని కూడా ఒక దారి చేయడం ఖాయమనే వాదన బలంగా వినిపిస్తుండడం గమనార్హం. ఇప్పటికే ట్విట్టలర్ బ్లూటిక్ పెట్టి అనేక మంది యూజర్లను తికమకకు గురి చేసిన మస్క్ మరిన్ని మార్పులు చేయనున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. ట్విట్టర్ సీఈఓగా ఉన్న ఎలన్ మస్క్ శనివారం చేసిన ట్వీట్లో ట్విట్టర్లో వాణిజ్య ప్రకటనలు చాలా తరచుగా వస్తున్నాయని అతి పెద్దగా ఉంటున్నాయని తెలిపారు. రానున్న వారాల్లో ఈ రెండిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రకటనలు లేకుండా అత్యధిక ధరతో కూడిన సబ్స్క్రిప్షన్ ఉంటుందన్నారు. అంటే.. ఇప్పటి వరకు భావ ప్రకటన స్వేచ్ఛకు వేదికగా ఉన్న ట్విట్టర్.. ఇకపై వ్యాపార వస్తువు కానుంది. అదేసమయంలో ఈ కొత్త ట్విట్టర్ బ్లూ టిక్ వివరాలు పూర్తిగా వెల్లడికాలేదు. మరోవైపు ట్విట్టర్కు వచ్చే ఆదాయంలో 90 శాతం ఆదాయం డిజిటల్ యాడ్స్ సెల్లింగ్ వల్ల వస్తోందని ఇటీవల ఈ ఆదాయం బాగా తగ్గిందని మస్క్ చెప్తున్నారు.

అయితే 2023నాటికి ప్రకటనలు లేనటువంటి హయ్యర్ టైర్ అందుబాటులోకి వస్తుందన్నా.. దీనికి యూ జర్లు సిద్ధంగా ఉండాలని చెప్పారు. అంటే.. ఇకపైట్విట్టర్ వినియోగదారులపై ఆయన వడ్డనలకు దిగే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు యాడ్స్ కారణంగా.. ఇప్పటికే ఇన్ స్టా గ్రామ్ వినియోగం భారీగా తగ్గిపో యింది. ట్విట్టర్లో తక్కువ ప్రకటనలు ఉండడంతో దీనికి యూజర్లు అలవాటు పడ్డారు. అయితే.. ఇప్పుడు యాడ్ల కోసమే ట్విట్టర్ అన్నట్టుగా ఉండడంతో మస్క్పై నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు. నీ వ్యవహారంతో ట్విట్టర్ కూడా మునిగిపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

అమెరికా చరిత్రలో తొలిసారి.. మంటగలిసిన వైట్హౌస్ పరువు!

వైట్హౌస్.. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గౌరవ మర్యాదలు ఉన్న అమెరికా అధ్యక్ష భవనం. అమెరికా విధానాల ను వ్యతిరేకించేవారు కూడా వైట్ హౌస్ అంటే.. ఒకింత మర్యాద ఇస్తారు. కొన్ని శతాబ్దాలుగా ఎంతో గౌరవం తెచ్చుకున్న ఈ వైట్ హౌస్ ఇప్పుడు పరువుపోయే పరిస్థితిలో అల్లాడిపోతోంది. దీనికి కారణం.. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆయన కుమారుడు కావడం గమనార్హం. గతంలో ఎన్నడూ లేని విధంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమస్యల్లో కూరుకుపోయారు. గతంలో 2009-16 మధ్య ఆయన ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో కొన్ని రహస్య పత్రాలను ప్రభుత్వానికి అప్పగించకుండా దాచుకున్నారనే విషయం ఇటీవల వెలుగు చూసింది. ఈ క్రమంలో ఆయన తనకు ఏ పాపం తెలియదని అంటున్నా.. ప్రతిపక్షాల డిమాండ్కు న్యాయవ్యవస్థ దిగి వచ్చింది.

బైడెన్పై విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో ఏకంగా.. బైడెన్ నివాసంలో 13 గంటలపాటు ఎఫ్బీఐ అధికారులు సోదాలు నిర్వహించి ఆరు రహస్య పత్రాలను స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన అమెరికా చరిత్రలోనే తొలిసారి జరిగిందని న్యాయనిపుణులు చెబుతున్నారు. బైడెన్ స్వగృహంలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్బీఐ) అధికారులు సోదాలు జరపడం.. అంటే ఒక అధ్యక్షుడి వ్యక్తిగత నివాసంలోఅయినా సరే.. ఇలా దాడులు చేయడం ఇదే చరిత్రలో తొలిసారి. దీంతో ఇప్పటివరకు బైడెన్ వద్ద దాదాపు 12 రహస్య పత్రాలు బయటపడ్డాయి. ఈ రహస్య పత్రాలకు కేసును దర్యాప్తు చేయడానికి రాబర్ట్ హర్ అనే న్యాయవాదిని నియమించారు. న్యాయ శాఖ జరుపుతున్న దర్యాప్తునకు పూర్తిగా సహకరించమని బైడెన్ తమను ఆదేశించినట్లు బైడెన్ వ్యక్తిగత న్యాయవాది రిచర్డ్ సౌబర్ తెలిపారు. ఎఫ్బీఐ దాడుల సమయంలో అధ్యక్షుడు బైడెన్ గానీ ఆయన భార్య కానీ స్వగృహంలో లేరని ఆయన వెల్లడించారు. ఈ పరిణామంతో ఇప్పుడు మరోసారి వైట్ హౌస్ వ్యవహారం ప్రపంచం ముందు.. చేతులు కట్టుకునే పరిస్థితి వచ్చిందని అంటున్నారు విపక్ష నేతలు.

పెళ్లి చేసుకునే జంటలకు ఓ ట్రైనింగ్ కోర్సు..

'పెళ్లంటే నూరేళ్ల మంట.. ' అని భార్యాబాధితులంతా మొరపెట్టుకుంటారు. ఈరోజుల్లో ఎంత వేగంగా పెళ్లి చేసుకుంటున్నారో అంతే వేగంగా విడిపోతున్నారు. మన సినీ తారల నుంచి సామాన్యుల వరకూ ఇలా విడాకుల బాటపడుతున్నారు. అయితే పెళ్లికి ముందే వారికి ట్రైనింగ్ ఇస్తే.. విడాకులు తీసుకునే వారిని కూడా ఇక్కడికి పంపిస్తే వారి మనసు మారుతుంది.. ఈ ఫ్యామిలీ ఇన్ స్టిట్యూట్ ఎంతో మంది బంధాలను కలుపుతోంది. హైదరాబాద్లోని టోలీచౌకికి చెందిన మహ్మద్ ఇలియాస్ షమ్సీ 20 ఏళ్ల పాటు ఫ్యామిలీ కౌన్సిలర్ గా పనిచేశాడు. న్యాయస్థానాలు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా కౌన్సిలింగ్ సలహాల వంటివాటిపై దృష్టిపెట్టినా భార్యభర్తలు విడిపోవడాలు ఎక్కువ కావడంతో టోలీచౌకిలో ఓ ఫ్యామిలీ ఇన్ స్టిట్యూట్ ను ఏర్పాటు చేశాడు. పెళ్లికి ముందు తర్వాత నేర్చుకునేందుకు వీలుగా 'దుల్హ దుల్హన్' కోర్సును నిర్వహిస్తున్నాడు. 2017లో సంస్థను ప్రారంభించగా.. రెండేళ్లు ప్రత్యక్ష తరగతులు నిర్వహించాడు. తర్వాత కరోనా కారణంగా ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నాడు. ఇప్పటివరకూ 1500 మంది కోర్సు పూర్తి చేశారు. '15 సెషన్ల సిరీస్గా కోర్సు బోధిస్తారు. జంటలు 'తమ సంబంధంపై పెట్టుబడి పెట్టడానికి.. బలమైన వివాహాన్ని నిర్మించుకోవడానికి' ఈ కోర్సును వివాహం చేసుకున్న వారికి మరియు ఇంకా పెళ్లి చేసుకోని వారికి అందుబాటులో ఉంటుంది. వయస్సు 18 నుండి 65 సంవత్సరాలు. కోర్సు ఇతర సమస్యలతో పాటు ఈ క్రింది వాటిని బోధిస్తుంది: 'వివాహం అంటే ఏమిటి' 'అండర్స్టాండింగ్ మంత్రం' 'వివాహం ఎందుకు' 'కోపం నిర్వహణ' 'నియమాలు మరియు బాధ్యతలు' 'భర్తల తప్పులు' 'భార్య యొక్క ప్రాథమిక అవసరాలు' 'భర్తలు చేయాల్సినవి మరియు చేయకూడనివి' 'మీరు ఆదర్శ భర్తగా ఎలా ఉండగలరు' 'సంతోష మంత్రం 'మూర?పు అంచనాలు' 'మీరు ఆదర్శవంతమైన భార్యగా ఎలా ఉండగలరు' మీ భర్తను ఎలా గెలవాలి' మరియు 'ఇల్లు నిర్వహణ మరియు నిర్ణయాల ప్రభావం'.పై భోదిస్తారు. పాఠాలు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లేదా ఆడియో పాఠాలుగా అందించబడతాయి ఒక్కొక్కటి 60 నిమిషాల పాటు ఉంటాయి. ఈ పాఠాలు హిందీ మరియు ఇంగ్లీషులో అందించబడతాయి. ఇన్స్టిట్యూట్ దాని లక్ష్యాలను ఇలా జాబితా చేసింది: 'ఆరోగ్యకరమైన సంతృప్తికరమైన ప్రేమపూర్వకమైన దీర్ఘకాల సన్నిహిత సంబంధాలను సాధించడంలో అందరికీ సహాయం చేయడం' 'భారతదేశంలో విడాకుల రేటును తగ్గించడం' 'పిల్లలు పెరిగే కుటుంబాల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం' మరియు 'విడుదల చేయండి భవిష్యత్ తరాలకు సన్నిహిత సంబంధాలలో ఆరోగ్య తరంగం'. ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు ఇలియాస్ షమ్సీ మాట్లాడుతూ "మా కోర్సులు నివారణ కంటే నివారణ మంచిదనే నమ్మకంపై ఆధారపడి ఉన్నాయి. కాబట్టి మేము వివాహం మరియు కుటుంబాన్ని మెరుగ్గా ఎదుర్కొనే నైపుణ్యంతో ప్రజలను సన్నద్ధం చేస్తాము. మేము కౌన్సెలింగ్ లేదా మందులు తీసుకోవడంపై నమ్మకం లేదు. సంబంధాలలో సమస్యలను నియంత్రించడానికి" ఉపయోగపడుతుంది. షమ్సీ సైన్స్లో బ్యాచిలర్స్ డిగ్రీని కలిగి ఉన్నాడు అయితే తన రెండు దశాబ్దాల సామాజిక కార్యకర్తగా తనకు సంబంధాలను మెరుగ్గా ఎలా నావిగేట్ చేయాలో నేర్పడానికి అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకున్నాడు. ట్రిపుల్ తలాక్ను రద్దు చేయాలనే డిమాండ్తో తనకు దగ్గరి సంబంధం ఉందని పేర్కొన్నాడు. ఈ కోర్సులు అన్ని మతాల వారికి అందుబాటులో ఉంటాయని 'డొనేషన్ మోడల్' ఆధారంగా ఉంటాయని ఆయన అన్నారు. "మీరు కోర్సుకు కేవలం ఒక రూపాయి విరాళం ఇచ్చినప్పటికీ మీరు దానిని తీసుకోవడానికి అర్హులు". తమ దగ్గరకు వచ్చి ఇంకా అసంతృప్తి చెందిన క్లయింట్ను చూడలేదని ఇలియాస్ చెబుతున్నాడు.

జియాగూడలో యువకుడి దారుణ హత్య

- **మొదటి పేజీ తరువాయి**

ఈ ఘటన కుల్సుంపుర ఠాణా పరిధిలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ వివరాల ప్రకారం.. రామంతాపూర్ స్ట్రీట్ నంబర్-5, కామాక్షిపురానికి చెందిన సాయినాథ్ (30) కార్‌పెంటర్. ఆదివారం మధ్యా హ్నం 3.30గంటల సమయంలో జియాగూడ వందఫీట్ల బైపాస్ రోడ్డులో బైక్‌పై వెళ్తుండగా, గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వేట కొడవళ్లు, కత్తులతో నరికి హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహా న్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు అవివాహితుడు. హత్య ఘటనను అక్కడి వారు సెల్‌ఫోన్లలో చిత్రీకరించారే తప్పా, ఎవరూ ఆపేందుకు ప్రయత్నం చేయలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. పలువురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, వారు స్నేహితులేనని తెలిసింది. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించలేదు.

సింగరేణిని కేంద్రం ప్రైవేటు పరం చేస్తోంది

- **మొదటి పేజీ తరువాయి**

తెలియజే యాలని కోరారు. రాష్ట్రంలో సింగరేణి కార్మికులకు వస్తున్న బెనిఫిట్స్ దేశవ్యాప్తంగా ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న సింగరేణి కార్మికులను చైతన్య పర్చాలన్నారు. వారసత్వ ఉద్యోగాలు పొందిన 18 వేల మంది యువకులు బాధ్యతగా భావించాలని కోరారు. బీజేపీ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి.. రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.

కొమురవెల్లిలో వైభవంగా పట్నం వారం

- **మొదటి పేజీ తరువాయి**

శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతోపాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగిరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి సోదరి ఎల్లమ్మను దర్శించుకోవడంతోపాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. సోమవారం పెద్ద పట్నం వేసి, అగ్నిగుండాలు వేయనున్నారు. ఆలయ అధికా రులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సీఎం అయినంక రూ. 5లక్షల కోట్ల అప్పు తీరుస్త

- **మొదటి పేజీ తరువాయి**

అప్పులు తీర్చి..అభివృద్ధి చేసే ప్రజా శాంతి పార్టీ కావాలో తెలంగాణ ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని కేఏ పాల్ మండిపడ్డారు. పింఛన్లు అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతు రుణమాఫీ, దళిత బంధు, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ పథకం, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలిచ్చిన కేసీఆర్..గెలిచాక వాటన్నింటిని గాలికొదిలేశారని మండిపడ్డారు.

తిట్టడం కాదు. ఏదైనా మంచి చెయ్

- **మొదటి పేజీ తరువాయి**

మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు. ఆదివారం ఒక్కరోజే ఏర్గట్ల మండలంలో సుమారు రూ.6 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్టు చెప్పారు. అభివృద్ధి చేస్తున్నది ఎవరు?.. మాటలు చెప్తున్నది ఎవరనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి సమాజాన్ని విడగొట్టే మాటలు మానుకోవాలని అర్వింద్‌కు హితవు పలికారు. పసుపు బోర్డు తెస్తానని దొంగ బాండ్ పేపర్ రాసిచ్చి.. పసుపునకు రూ.10 వేల మద్దతు ధర ఇప్పిస్తానని రైతులను మోసం చేశాడని దుయ్యబట్టారు.

దొంగ హామీలతో గెలిచిన అర్వింద్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రైవేటు దవాఖానల్లో చికిత్స చేసుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు.. ఈ రకంగా తాను ఒక్క బాల్కొండలోనే 10 వేల మందికి రూ.40 కోట్లు ఇప్పించినట్టు చెప్పారు. అలాగే కేంద్రం స్థాయిలో ప్రధానిని అడిగి ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి పేదలకు ఏమైనా ఆర్థిక సహాయం చేయాలని అడిగినంత మాత్రానా.. బేవకూఫ్ అని నోటికొచ్చినట్టు తిడుతున్నాడని అన్నారు. అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ప్రజలకు అన్ని అర్థమవుతున్నా యని, ఎవరు బేవకూఫ్ అనేది త్వరలోనే నిర్ణయిస్తారని అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన కేసీఆర్ ప్రభుత్వానికి లేదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం

- **మొదటి పేజీ తరువాయి**

బిడ్డను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. నిజాం మనువడు ఎక్కడో చస్తే హైదరాబాద్?లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయడం విడ్డూరమని బండి సంజయ్ అన్నారు. నిజాంపై పోరాటం చేసిన కొమరం భీంను అవమానించేలా కేసీఆర్ వ్యవహరించారన్నారు. లక్షా 30వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరంతో ఎకరా కూడా తడవలేదన్నారు. దివాళ తీసిన టీఆర్ఎస్?ను బోర్డు మార్చి బీఆర్ఎస్ గా మార్చారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు. సర్పంచులకు తెలవకుండా నిధులు దోచుకెళ్లిన దొంగ కేసీఆర్ అని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ కి ఇది చివరి అసెంబ్లీ అని అన్నారు.

నెలాఖరులోగా కరెక్షన్ మాడ్యూల్

- **మొదటి పేజీ తరువాయి**

దీనితోపాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ (ఎస్ఆర్వో) డాటాను టీఎస్‌బీపాస్, టీడీఆర్, రెరాతో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో భూమి రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చే నంబర్ నమోదు చేయగానే ఎస్ఆర్వో డాటాలోని వివరాలు ప్రత్యక్షమవుతాయి. ఈ ఆప్షన్‌ను మార్చి చివరి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్టు అధికారులు తెలిపారు.

1.20 లక్షల ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు

ఇండ్ల నిర్మాణ అనుమతుల్లో జాప్యానికి, అవినీతికి తావులేకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2020 నవంబర్ 16 నుంచి టీఎస్‌బీపాస్‌ను అమల్లోకి తెచ్చిన విషయం విదితమే. దీంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే ఇండ్ల నిర్మాణదారులకు అనుమతులు లభిస్తున్నాయి. ఇప్పటివరకు 1.70 లక్షల దరఖాస్తులు రాగా.. 1.20 లక్షల ఇండ్ల నిర్మాణాలకు అనుమతులిచ్చారు. వివిధ కారణాలతో 36 వేల దరఖాస్తులను తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తులు వేర్వేరు దశల్లో ఉన్నాయి.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
23 జనవరి 2023
www.subhatelangana.in

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల మెరుగుదలపై పోరాడుదాం

- ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లాకంటి సూర్యం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం బయ్యారంలో కార్మికుల అడ్డాలపై కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది కార్మికులతో పాంప్లెట్స్ విడుదల చేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ

రాష్ట్రంలో 20 లక్షల మంది కార్మికులు ఉండగా వారిలో

12 లక్షల కార్మికులకు మాత్రమే మాత్రమే లేబర్ కార్డులు ఉన్నాయని 8 లక్షలకు పైగా కార్మిక వర్గానికి లేబర్ కార్డులు

లేక సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు నిర్మాణరంగ కార్మికులు గ్రామాలలో ఒకరకంగా పట్టణంలో నగరాలలో మరోరకంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు గ్రామాల్లో నిర్మాణ పనులు లేక కార్మికులు పట్టణాలకు వలస వెళ్తున్నారని అన్నారు ఉండటానికి గూడు లేని స్థితి అద్దె చెల్లించలేని స్థితిని ఎదుర్కొంటున్నారన్నారు అడ్డాలపై ఏమాత్రం వసతులు మరుగుదొడ్ల సౌకర్యం మంచినీళ్లు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నాని అన్నారు .

లికార్మికుల సహజ మరణానికి లక్ష 30 వేల రూపాయల నుండి 5 లక్షల పెంచాలి

లి ప్రమాద మరణానికి 6 లక్షల నుండి పది లక్షల పెంచాలి లిశాశ్విత అంగవైకల్యానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి లిపెళ్ళికానుక ప్రసూతి సహాయం క్లైమూలను 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలి

లిప్రతీ కార్మికునికి 60 సంవత్సరాలు తర్వాత 6000 పెన్షన్ సౌకర్యం కల్పించాలి లికార్డులు లేని వారికి కార్మిక శాఖ ద్వారా ప్రత్యేక డ్రైవ్ తో కార్డులు అందించాలి లిచదువుకునే కార్మికుని పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలి లిఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

శాశ్వత స్థలం ఉన్నవారికి

ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి

లికార్మిక శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలి

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలి

కొత్త లేబర్ కార్డులకు రేషన్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలని అన్నారు ఫిబ్రవరి 1 తేదీన భవన నిర్మాణ కార్మికుల ప్రదర్శనను కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాటి కృష్ణ, కార్యదర్శి రామగిరి నాగరాజు, పొన్నం వినయ్,బుర్ర వెంకటేష్, దీపు, విజయ్,మురళి, వెంకట్ రెడ్డి, చింతల శీను , తదితరులు పాల్గొన్నారు..

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం...

కుత్బుల్లాపూర్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని అపురూప కాలనీ కల్యాణ మండపం లో డివిజన్ నాయకులు సంగం వీరేష్ గుప్తా అద్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి .తాను మాట్లాడుతూ డివిజన్ లో బూత్ స్థాయి కమిటీ లు పూర్తేచయాలి అని కోరారు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా అగరవేయడం కాయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు ఆవిజె జేమ్స్, సొమ్మనగారి శ్రీధర్ రెడ్డి శివరామకృష్ణ ,సుభాష్ ,రాజ్ కిరణ్ అభినిష్ ,జీవన్,రాజేష్ ,సంపత్ ,రమేష్ యాదవ్ ,ప్రకాష్,రమణ ,సమీర్ ,మురళి ,హేమ రాణి ,సుల్తానా బేగం,నాగమణి ఈ కార్యక్రమంలో పండరి రావు,గణేష్ ,అంజాద్ ,సంతోష్ ముదిరాజ్ వేణు కుమార్ ,సంపంగి వెంకటేష్ ,వసంత్ ,రహీం ఖాన్ ,ఖలీమ్ ,సునీల్ , గురుమూర్తి ,శివ మహిళా నాయకులు యద్దమ్మ కౌసల్య ,లలిత ,గౌషియా బేగం ,హసీనా తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో రహదారి శుభ్రతకు చర్యలు.

కామారెడ్డి జిల్లాపిట్లం మండల కేంద్రంలోని రోడ్ల పారిశుభ్రత పనులను ఎంపీపీ కవిత విజయ్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం పిట్లం గ్రామ పరిధిలో గల బాన్సువాడ వెళ్లే రోడ్లో గల హైవే బ్రిడ్జి నుండి అంబేద్కర్ చౌరస్తావరకు మరియు అంబేద్కర్ చౌరస్తా నుండి తిమ్మానగర్ చౌరస్తా వరకు మరియు అంబేద్కర్ చౌరస్తా నుండి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు మరియు అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త సినిమా టాకీస్ వరకు రోడ్లను పారిశుద్ధ సిబ్బంది చేత మరియు అదనపు కూలీలచేత రోడ్లను ఊడ్చి శుభ్రత చేయించి ట్యాంకర్ల ద్వారా నీరు పట్టించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్ మరియు సర్పంచ్ విజయ శ్రీనివాస్ రెడ్డి, మరియు మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో ఘనంగా ప్రారంభమైన ప్రగతి నివేదన యాత్ర

- కుటుంబ సభ్యులతో నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు
- ప్రగతి నివేదన యాత్ర ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
- ఎమ్మెల్యే శంఖం ఊది పాదయాత్రను ప్రారంభించారు
- యాత్ర ద్వారా ప్రతి పల్లెకు,ప్రతి గుండెకు చేరుకుంట ప్రజా సమస్యలు తెలుసుకోవడమే ధ్యేయం
- గ్రామీణ ప్రాంతాల్లో తక్షణ సమస్యల పరిష్కారం కోసం 5 కోట్లు
- రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం అభివృద్ధికి ఆదర్శవంతంగా నిలుస్తోందన్నారు

ఇబ్రహీంపట్నం, యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ నందీశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరుడికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి%ూ% స్వామి వారి ఆశీస్సులతో ప్రగతి నివేదన యాత్ర ను సభ ప్రారంభంతో మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి తన తల్లిదండ్రులైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముకుందమ్మ ఆశీర్వాదం తీసుకోని.. ప్రగతి నివేదన యాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్య వెంకట్ రెడ్డి హాజరైనారు. అనంతరం గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాదయాత్రను నందివనపర్తి గ్రామాన్ని ఎంచుకోవడం శుభపరిణయం అన్నారు. అలాగే నంది వనపర్తి గ్రామానికి ఎమ్మెల్యే ఎన్నో నిధులు అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు. నందివనపర్తి గ్రామానికి ఉన్న పెద్ద సమస్య యాచారం నుండి వచ్చే రోడ్డు కు విస్తీర్ణకు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరారు.

అనంతరం ఎమ్మెల్యే శంఖం ఊది పాదయాత్రను ప్రారంభించారు.పాదయాత్ర ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎనిమిదేళ్ల క్రితం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఏ విధమైన పరిస్థితులు ఉండేవో ప్రజలకు తెలుసని నాటి పరిస్థితులు నేడు భిన్నంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అనేక నిధులు రాబడుతూ మండలాల్లో మున్సిపాలిటీలలో దశలవారీగా మౌలిక వసతులు కల్పించామన్నారు.మిషన్ భగీరథ పథకాన్ని ఇప్పటికప్పుడు పర్యవేక్షించి పనులను పూర్తి చేయించామన్నారు. మున్సిపాలిటీలలో ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీరు అందించే నిజంగా జరుగుతున్నాయని నేడు నియోజకవర్గంలో ప్రణాళిక అబద్ధంగా చేపట్టిన పనులతో నియోజకవర్గంలో అభివృద్ధికి ఆదర్శవంతంగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల లబ్ధిని తెలుసుకోవడం కోసమే ప్రగతి నివేదన యాత్ర అన్నారు .ఇంకను గ్రామాల్లో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల లబ్ధి పొందని ప్రజల వివరాలు ఈ పాదయాత్రలో తెలుసుకొనున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతుబంధు రైతు బీమా తీసుకొచ్చిందని వీటికి అనుగుణంగా రైతు కరెంటు కోతతో ఇబ్బందులు ఉండవద్దన్న ఉద్దేశంతోనే 24 గంటల కరెంటు అమలు చేస్తుందన్నారు.అటు రైతు రాజు కావాలన్న ఉద్దేశంతోనే రైతు ప్రయోజనాల కోసమే వ్యవసాయానికి అవసరమైన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేస్తూ రైతు అభ్యున్నతి అభ్యున్నతికి పెద్దపీట వేస్తూనే అన్నం పెట్టే రైతన్నను రాజులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఇంకనూ గ్రామాల్లో అక్కడక్కడ మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు సిసి రోడ్లు రేషన్ కార్డులు ఆసరా పెన్షన్ల లబ్ది చేకూరని వారికి అవసరమైన మౌలిక వసతులను తన పాదయాత్ర ద్వారా గుర్తించి వాటన్నింటినీ అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు ప్రతిపక్ష పార్టీలు ప్రజా నివేదిక యాత్రపై అసత్య ప్రచారాలెన్నో చేస్తున్నారని చేసిన అభివృద్ధిని మాత్రమే ప్రజల్లోకి ప్రజా నివేదిక యాత్ర ద్వారా తీసుకెళ్లి ప్రజా నివేదిక యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి రైతుబంధు జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ,వివిధ మండలాల తెరాస అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్ చిలుకల బుగ్గ రాములు కిషన్ గౌడ్ యాచారం మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, నందివనపర్తి సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజు నాయక్,బిఎన్ రెడ్డి ట్రస్ట్ చెర్మెన్ బిలకంటి శేఖర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎంపీపిలు కృపేష్, నర్మదా,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జోగి రెడ్డి,నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు,తెరాస నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కీర్తిశేషులు పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ లో నిర్వహించిన రిటైర్డ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్వర్గీయ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

సంకినేని వెంకటేశ్వరరావు నివాళులు అర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి పలస మన్సూర్ గౌడ్, పట్టణ నాయకులు రాపర్తి రాము, కెక్కిరేణి ఆనంద్ తోట లక్ష్మీనారాయణ మండల నాయకులు సోమవరపు నరేందర్ లు ఉన్నారు.

నాగోల్ డివిజన్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన

- దశలవారీగా నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యాం
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ : నాగోల్ డివిజన్ పరిధిలో దాదాపు 62 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ లు శంకుస్థాపన చేశారు. దానిలో భాగంగా ఆనంతుల కాలనీ,సాయి నగర్ కాలనీల యందు యూ.జీ.డి.పనులకు, శ్రీ మహాలక్ష్మీ వాంబే కాలనీ నందు చిల్డ్రన్ పార్క్ వాకింగ్ ట్రాక్,బాలాజీ నగర్(ఏ.వీ.ఆర్.కాలనీ) నందు సీ.సీ.రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,సుర్వీ రాజు గౌడ్,సతీష్ గౌడ్, రంగేశ్వరి,నాగ భాస్కర్, విజయ్ భాస్కర్,సీనియర్ నాయకులు,డివిజన్ కమిటీ సభ్యులు,మహిళలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ :టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాగర కర్నూల్ లో నిర్వహించిన దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరాలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.



ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బైండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండె శ్రీనివాస్ తెలంగాణ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘన సన్మానం చేయడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బైండ్ల సంఘానికి చేస్తున్న సేవను గుర్తించి రాష్ట్ర బైండ్ల సంఘం అధ్యక్షులు ఏర్పుల యాదయ్య ఆదేశానుసారం ఈ సన్మానం ఏర్పాటు చేయడం జరిగినది అని వారన్నారు . ఈ సన్మాన కార్యక్రమంలో వెంకటేష్ తో పాటు వివిధ ఉపకులాల సభ్యులకు చేయడం జరిగినది.

ఈ రోజు కూకట్పల్లి నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారి అధ్వర్యంలో 116 అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సభిహా గౌసుద్దిన్ గారు అల్లాపూర్ డివిజన్ పరిధిలో మంజూరు ఐన 50 షాది ముభారక్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ది దారులు ఐన తల్లి తండ్రులకు పిలిచి ఎమ్మెల్యే కార్యాలయం లో అందజేయటం జరిగింది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
23 జనవరి 2023
www.subhatelangana.in

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (ఆర్.యం.పి)

గ్రామీణ వైద్యులను ఆదుకోవాలి

- **ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,** TSTTF **రాష్ట్ర అధ్యక్షులు**

టేకులపల్లి ఇల్లందు మండలం, కరెంట్ ఆఫీస్ ఏరియాలో ఆల్మట్టి పంక్షన్ హాల్ లో కొమరం రామారావు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుని అధ్యక్షతన స్పర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 4వ మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా కోరం కనకయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా %గ్గా% చైర్మన్,ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,%ఝుఖీ% రాష్ట్ర అధ్యక్షులు మరియు పొనుకంటి ఉపేందర్,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడారు. కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరోన కాలంలో గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజల గుండెల్లో ధైర్యం నింపి,తక్కువ ఖర్చుకే వైద్య సేవలు అందించిన గ్రామీణ వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, %ఝుఖీ% రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు డబ్బై వేల మంది గ్రామీణ వైద్యులు (%=పీూ%) గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్నారని,మాజీ ముఖ్యమంత్రి వైస్.రాజశేఖర రెడ్డి గారి హయాంలో గ్రామీణ వైద్యులకు లైసెన్స్ ట్రైనింగ్ ఇప్పించి సహాయ పడ్డారు. తర్వాతి ప్రభుత్వాలు ఎటువంటి సహకారం చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని, చనిపోయిన గ్రామీణ వైద్యుల కుటుంబాలకు పది లక్షలు రూపాయలు ఇవ్వాలని,హెల్త్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు తదనంతరం గ్రామీణ వైద్యుల క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సతీష్,సైదులు, రాంబాబు,రవి తదితరులు పాల్గొన్నారు.

ముద్ర మీడియా హౌస్ ప్రారంభోత్సవంలో జస్టిస్ సుభాష్ రెడ్డి ముద్ర పత్రిక, వెబ్ సైట్, యూట్యూబ్ చానల్ ఆవిష్కరణ

హైదరాబాదులోని జర్నలిజం ఎప్పుడూ సమాజ హితంగానే ఉండాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి అన్నారు. నిష్పక్షపాత పాత్రికేయమే ప్రజలకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. సామాజిక స్పృహ కలిగి ఉండే అనుభవజ్ఞులైన పాత్రికేయుల ఆధ్వర్యంలోనే ఓ పత్రిక రావడం అభినందించదగిన విషయమని అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నగరంలోని ముద్ర ప్రధాన కార్యాలయంలో మౌంటెనీర్ అన్విత, ఐజేయూ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి, ఏపీ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ తో కలిసి ముద్ర దిన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ముద్ర వెబ్ సైట్ ను, ముద్ర యూ ట్యూబ్ చానల్ నూ ప్రారంభించారు. దశాబ్దాల క్రితంతో పోల్చి చూసుకుంటే మీడియాలో సాంకేతిక పరిజ్ఞానం అత్యున్నతంగా అభివృద్ధి చెందిందన్నారు. అది సరైన రీతిలో ప్రజలకు చేరినపుడే పాత్రికేయుల కృషి ఫలించినట్టు అవుతుందన్నారు. ముద్ర మీడియా హౌస్ అలాంటి కృషిని కొనసాగిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తాను అన్ని విధాలా పరిశీలించి సంతృప్తి చెందాకే ఈ ప్రారంభోత్సవానికి వచ్చానన్నారు.

ఇది ఒక చాలెంజ్

మౌంటెనీర్ అన్విత మాట్లాడుతూ జర్నలిస్టులే సభ్యులుగా ఒక మీడియా హౌస్ ను తీసుకురావడం ఒక చాలెంజ్ అని అన్నారు. పట్టుదలతో తాను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినట్లుగానే ఇప్పుడు ముద్ర యాజమాన్యం ముందు అతిపెద్ద టాస్క్ ఉందన్నారు. ఎవరికీ తలొగ్గకుండా సంస్థను ప్రజల పక్షాన నిలపాలని కోరారు. ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముద్ర మీడియా హౌస్ ప్రారంభం ఒక సాహసోపేతమైన నిర్ణయమన్నారు. ఇప్పటి వరకు పెట్టుబడిదారులు, రాజకీయవేత్తల ఆధ్వర్యంలోనే మీడియా సంస్థలు ఉన్నాయని,జర్నలిస్టులే పెట్టుబడి పెట్టుకుని ఒక మీడియా సంస్థను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రజలకు చేరువ కావాలి ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల పక్షాన నిలబడటం కూడా ఒక టాస్క్ అన్నారు. ఇపుడు మీడియా కార్పొరేట్ చేతులలో ఉందని, ఇలాంటి పరిస్థితులలో జర్నలిస్టులు కలిసి ఏర్పాటు చేసుకున్న ముద్ర మీడియా త్వరలోనే ప్రజలకు చేరువవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మీడియా సంస్థను నిర్వహించడం ప్రస్తుత పరిస్థితులలో చాలా కష్టంగా మారిందన్నారు. ఆర్టీఐ కమిషనర్ కట్టా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రజల పక్షాన నిలబడాలని, పత్రిక అంటేనే ప్రతిపక్షమని, ముద్ర మీడియా కూడా ఆ పాత్రను పోషించాలని సూచించారు. ముద్ర మీడియా ఎండీ సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు వాటాదారులుగా ఉన్న ఈ సంస్థను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్ర మీడియా హౌస్ ఎడిటర్ నరేందర్ రెడ్డి, సీఈఓ విరాహత్ అలీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రారెడ్డి, అసోసియేట్ ఎడిటర్ ఫజుల్ రహమాన్, బ్యూరో చీఫ్ సంపత్, డైరెక్టర్లు, సంస్థ సిబ్బంది మరియు చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సనా ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం

- **కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

ఎల్బీనగర్ : ఎల్బీనగర్ హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పాత రోడ్లో భారత్ పెట్రోల్ పంపు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సనా ఎంటర్ప్రైజెస్ ప్రారంబొత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు సత్యనారాయణ,షేక్ మహమ్మద్. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గంగాను శ్రీను,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంపై వివరణ అడగగా పరారైన ఎక్సైజ్ అధికారులు

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలోని శ్రీనివాస వైన్స్ గెజిట్ నెంబర్ 047 గల వైన్ షాప్ లో నకిలీ మద్యం లోడు దించుతుండగా ఎక్సైస్ శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వచ్చిన ఎక్సైజ్ ఎస్సై స్టాక్ ఉండాల్సినంత ఉన్నదని ఎక్కువ ఎక్కడినుంచి రాలేదని పొంతన లేని సమాధానం చెబుతూ హడావిడిగా పరారయ్యే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్నటువంటి ప్రజలు స్థానిక విలేకరులు స్టాక్ ఉండాల్సినంత ఉండంగా ఇక్కడికి వచ్చిన స్టాక్ ఎక్కడిదని స్టాకు సంబంధించిన ఇన్వాయిస్ చూపించమనీ అడగగా పొంతన లేని సమాధానం చెబుతూ అక్కడినుండి పరారైన ఎక్సైజ్ ఎస్సై నకిలీ మద్యం తోపాటు చుట్టుపక్క తండాలలో గ్రామాలలో నాటు సారా కాచి విక్రయిస్తున్న విషయం గురించి ఎన్నిసార్లు స్థానిక తుంగతుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా ఆఫీసుకు తాళాలు వేసి దర్శనమివ్వడం తోపాటు స్థానిక ఎక్సైజ్ సీఐ కొరకు చుట్టుపక్కల వారిని అడగగా తుంగతుర్తి పరిధిలో తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ కనబడుటలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు కావున విధులకు హాజరు గాని ఎక్సైజ్ అధికారి నీ తక్షణమే సస్పెండ్ చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆర్య వైశ్య కమ్యూనిటీ ప్రెసిడెంట్ గా నియమితులైన కొకళ్ల బాలరాజు ని శాలవతో సన్మానించి అభినదించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆర్య వైశ్య కమ్యూనిటీ ప్రెసిడెంట్ గా నియమితులైన కొకళ్ల బాలరాజు కి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అదేవిధంగా మీ పరిసర ప్రాంతాల,కాలనీ ల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ ల అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ లు తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు ఆకారం వెంకటేష్ గుప్తా, బాదం శర్వలింగం గుప్తా,మాద్యాం బాలాజీ గుప్తా,మారం లక్ష్మీనారాయణ గుప్తా, కండెమిల్లి శివరామకృష్ణ గుప్తా ,శివరాజు గుప్తా,భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు తులసీదాసు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- **ప్రమాదవశాత్తు ఆదివారం బిల్లింగ్ మెట్ల మీద నుండి పడి గాయాలై మృతి చెందిన**
- **జర్నలిస్టు తులసీదాసు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్ జేప నాయకులు**

సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం బొల్లంపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు తులసీదాసు ఆదివారం ఇంటి మెట్ల మీద నుండి పడి గాయాలై అకాల మరణం చెందిన జర్నలిస్టు తులసీదాసు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మరణ వార్త తెలుసుకొని అసోసియేషన్ నాయకులతో కలిసి తులసీదాసు పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ జర్నలిజం లో కొనసాగుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న తులసీదాసు అకాల మరణం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తులసీదాసు కుటుంబాన్ని వెనువెంటనే ఆదుకోవాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ప్రచార సహాయ కార్యదర్శి దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టిగుండ్ల రాము, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు చిలుకల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుండా అరెస్టులా

టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్

టేకులపల్లి: ఆదివారం జీవో 317 బాధిత స్పౌజ్ ఉపాధ్యాయులు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం చేస్తున్నారనే కారణంగా శనివారం సాయంత్రం టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్ ను టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ లో నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య భారత దేశంలో ఉపాధ్యాయుల సంక్షేమం,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పాటుపడుతున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘ నాయకులను అరెస్టు చేయడం సబబేనా? ఈ విధంగా అరెస్టులతో ఉద్యమాలని ఆపగలరా! ఆపితే ఎంతకాలం ఆపగలరు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి,ఉపాధ్యాయులు ప్రశ్నించకుండా వారి యొక్క గొంతు నొక్కడం ప్రజాస్వామ్యంలో సరైనదేనా? శనివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కార్యాలయం ముందు వారి సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలియజేసిన స్పౌజ్ ఉపాధ్యాయులను అరెస్టు చేయడాన్ని మేము ఖండిస్తున్నాము. బాధిత స్పౌజ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి,ఉపాధ్యాయులను అక్రమంగా, అన్యాయంగా అరెస్టులు చేసి నిర్బంధించడం సరైనదేనా? ఆకస్మికంగా ఉపాధ్యాయులకు ఏమాత్రం సమయం ఇవ్వకుండా ఆగమేఘాల మీద నిర్వహించిన జీవో 317 బదిలీలలో భార్యాభర్తలు విడిపోయి చెరో జిల్లాలలో పనిచేస్తూ మానసికంగా కృంగిపోతున్న పరిస్థితిని ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన,ప్రభుత్వం వారి సమస్యలను బదిలీల ముందైనా పరిష్కరించకుండా బాధ్యతారాహిత్యంగా,ఉపాధ్యాయులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడడం సరైనది కాదు. బదిలీలు పదోన్నతులు చేపట్టే ముందు టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వం దృష్టికి మెమోరాండం రూపంలో తీసుకువెళ్లిన ప్రాతినిధ్యాన్ని పరిశీలించి పండిట్,పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేసి బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని,పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఇటువంటి అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు,ఉద్యమ సంఘాలు ఖండించాలని కోరారు.

నూతనంగా ఏర్పాటు చేసిన కోహినూర్ ఫుడ్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కోహినూర్ ఫుడ్స్ రెస్టారెంట్ ను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ పటేల్, శ్రీనివాస్ చౌదరీ, తిరుపతి, రజినీకాంత్, బృందరావు,అంకారవు, అబ్దుల్ రెహమాన్,గఫుర్,హామీద, తదితరులు పాల్గొన్నారు.

BLF 5వ ఆవిర్భవ సభను

జయప్రదం చేయండి

BLF రాష్ట్ర నాయకులు వనం సుధాకర్ పిలుపు

బహుజన లెఫ్ట్ ఫ్రంట్(%దీూఖీ%) 5వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని %దీూఖీ% రాష్ట్ర నాయకులు వనం సుధాకర్ పిలుపునిచ్చారు. %దీూఖీ% ఆవిర్భావ సభ కరపత్రాన్ని మియాపూర్ ముజాఫర్ అహమ్మద్ నగర్ లో ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించడమే బిఎల్ఎఫ్ లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఏర్పడినాక సామాజిక తెలంగాణ పేరుతో పాలకులు ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అగ్రవర్ణాలలో తెలంగాణ రాష్ట్ర పరిపాలన ఉందని చట్టసభలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు వారి జనాభా ప్రాతిపదిక ప్రకారం గా ఎన్నికలలో సభలకు వెళ్లే అవకాశం లేకుండా రాజకీయాలను కేవలం వ్యాపార ధోరణి తోటి ఉండే విధంగా అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్య భావజాలం కొనసాగుతుందని అన్నారు. 2018లో బి ఎల్ ఎఫ్ ఏర్పడి 119 శాసనసభ స్థానాలకు బహుజన అభ్యర్థులను పోటీ చేయించి ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత బిఎల్ఎఫ్ ఉందని అదే కోణంలో రాబోయే ఎన్నికలలో 119 స్థానాలలో బహుజన అభ్యర్థులను పోటీ చేయించడానికి పార్లమెంట్ శాసనసభ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బహుజనులకే రాజ్యాధికారం లక్ష్యంగా ఈ జనవరి 25న భాగలింగంపల్లి ఓంకార్ భవన్,బి.యన్ హాల్ లో జరపబోతున్నామని అన్నారు సభకు బహుజన ప్రజానీకం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

%వీజూ×(ఖ%) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ , సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకురాలు కుంభం సుకన్య శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు పల్లె మురళి,ఈ .దశరత్ నాయక్, గూడా లావణ్య, లాసాని రాజు,కే చుక్క,ఎం రాములు, రవికాంత్, వెంకటేష్, మంగళి రాములు, లక్ష్మణ్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com